సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com
బుధవారం 19 నవంబర్ 2025
పేజీలు 8






# పుకార్లు నమ్మకండి...
# ప్రిపరేషన్ కొనసాగించండి..!

పాలిటీ ★ ఎకానమి ★ English ★ బయాలజి




ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



## పోటీ పరీక్షల ప్రత్యేకం

# పుకార్లు నమ్మకండి... ప్రిపరేషన్ కొనసాగించండి..!

**యువతకు నేను చెప్పేది ఒక్కటే, పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో ఆశావాదంగా ఉండండి. గత నోటిఫికేషన్‌లకి సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నందున రాబోయే నోటిఫికేషన్‌లు ఇప్పట్లో రావు అన్న పుకార్లను అస్సలు నమ్మకండి. దేని దారి దానిదే.**

మీకు తెలుసా? గ్రూప్ 1, గ్రూప్ 2 నోటిఫికేషన్‌లు వెలువడి చివరగా 2023 తొలి నెలల్లో జరిగింది. అంటే నేటికి సుమారు మూడు సంవత్సరాలు అవుతోంది. ఈ మూడేళ్ళలో పదుల సంఖ్యలో ప్రతి డిపార్ట్‌మెంట్ నుండి రిటైర్ అయిన వారు వేలల్లో ఉన్నారు. ఫర్ ఎగ్జాంపుల్, ఉన్నత విద్యాశాఖకు చెందిన లెక్చరర్‌లే రాష్ట్రంలోని ఒక్కో కాలేజి నుండి మూడు నాలుగు నెలలకొకసారి ఇద్దరు ముగ్గురు రెగ్యులర్ లెక్చరర్లు రిటైర్ అవుతున్నారు. ఇలా ప్రతి డిపార్ట్‌మెంట్‌లలో ఈ మధ్యన చాలామంది రిటైర్ అవుతున్నారు. ఈ మూడేళ్ళలో ఈ ఖాళీలు భారీగానే ఉంటున్నాయి

ఇంతకుమించి జనవరి నుండి మార్చి లోపు 2026లో జాబ్ కేలండర్ ఇవ్వడానికి సుదీర్ఘ కసరత్తు ప్రభుత్వం తరుపున జరుగుతున్నది. కాబట్టి నమ్మండి. మీరు చేసే పనిపై విశ్వాసం ఉంచండి. ఈ మధ్యన మరో పుకారు షికారు చేస్తోంది. అది, ప్రభుత్వం అప్పుల ఊబిలో దిగిపోయింది, వచ్చే ఆదాయం వడ్డీలకే సరిపోతున్నది. కనుక ఇంకెక్కడ నోటిఫికేషన్‌లు అని నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. భారత దేశంలోని చాలా రాష్ట్రాలు అప్పుల్లోనే ఉన్నాయి. అయినా ఆరాష్ట్రాల్లో నిరుద్యోగుల కొరకు నోటిఫికేషన్‌లు వస్తూనే ఉన్నాయి. నిజానికి రిక్రూట్‌మెంట్‌లు జరగకపోతే పాలన కుంటుబడుతుంది. విద్య, పోలీసింగ్ మరియు ఆదాయాన్ని సమాపార్జించి పెట్టే రెవెన్యూ శాఖల్లో ఖచ్చితంగా నియామకాలు జరుగుతాయి.

ఇదెలా ఉంటుందంటే, గత 25 ఏళ్ళల్లో నోటిఫికేషన్‌లు వచ్చే సంవత్సరమో లేదా ఆరు నెలల ముందో అచ్చు ఇలాంటి పుకార్లే వచ్చేవి. నేను ఇలాంటి పుకార్లను 25 సంవత్సరాలనుండి చూస్తున్నాను. అయినా నోటిఫికేషన్‌లు వస్తూనే ఉన్నాయి. నియామక ప్రక్రియ పూర్తవుతూనే ఉంది. ఉద్యోగాల్లో జాయిన్ అయి సీనియారిటీ పొందుతున్న వాళ్ళు పొందుతూనే ఉన్నారు. సరిగ్గా ఇప్పటి సందిగ్ధత కూడా ఇలాంటిదే. ఒక్కసారి నోటిఫికేషన్‌లు వచ్చిన మరుక్షణం ప్రిపరేషన్‌లో సీనియర్లు జాబులు కొట్టేస్తారు. జీవితాలను స్థిరపరచుకుంటారు. నెగిటివ్ అప్రోచ్‌కి అట్రాక్షన్ అయిన వారు మిగిలిపోతారు. నోటిఫికేషన్‌లు అస్సలు రావు అని ప్రచారం చేసేవారు ఏదో ఒక కసి, కోపంతో అలా చేస్తుంటారు. ఏ నోటిఫికేషన్ ముందైనా ఇదొక వర్గం ఉంటుంది. వారి పని ఇలా ప్రచారం చేయటమే. ఇలా ప్రచారం చేసేవారు సంవత్సరాల తరబడి ఉండరు. ఏ నోటిఫికేషన్‌కి ఆ నోటిఫికేషన్ అపుడు తయారయి అలా ప్రచారం చేస్తుంటారు. వీరు చదవరు, చదివే వారిని చెడగొడతారు. మరి మీరు వాళ్ళని నమ్ముతారా? లేదా మీ జీవితం కోసం దిక్సూచిలా నిలబడే ఫ్యాకల్టీని నమ్ముతారా? నిర్ణయించుకోండి.

**గత నోటిఫికేషన్‌ల నియామకాల ప్రక్రియకి మోక్షం ఎప్పుడు?**

2023 గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్ వారికి సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నవి అని మీకు తెలిసిందే. ముఖ్యంగా రోస్టర్ పాయింట్లుగానే వ్యాజ్యాలు నడుస్తున్నాయి. హానరబుల్ కోర్టు వారు గ్రూప్-1 మరియు గ్రూప్-2 రిజల్ట్స్ పై స్టే విధించారు. స్టే విధించి కూడా రెండు నెలలు కావస్తున్నది. వాదనలు జరిగాయి. ఏ క్షణం అయినా కోర్టు తుది తీర్పు వెలువరించవచ్చు. ఈ తీర్పు ఎలా ఉంటుందో చెప్పలేము. అది కోర్టు నిర్ణయానికి లోబడి ఉంటుంది. ప్రభుత్వం గాని, ఏపిపిఎస్సీ గాని ఈ తీర్పు ప్రకారం నడుచుకోవలసినదే. ఈ తీర్పుకు ఎన్నో రోజులు పట్టకపోవచ్చు.

**డిఎస్సీ :**

పదహారువేల డిఎస్సీ పోస్టుల నియామకం జరిగింది. వాళ్ళు స్కూళ్ళల్లో జాయిన్ అయ్యారు. రోజూ చక్కగా స్కూళ్ళకు వెళుతున్నారు. ఇదో రకంగా మెగా డీఎస్సీ. మళ్ళీ మరో డిఎస్సీ మార్చిలో వస్తుందని ప్రభుత్వ వర్గాలే ప్రకటించాయి. మొన్న డిఎస్సీ పాస్ కానివారు ఈ సారి గట్టి పట్టుపట్టండి. బాగా చదవండి. టెట్‌లో స్కోర్ పెంచుకోండి. ఇప్పటి నుండే మరోసారి సబ్జెక్టులు, సైకాలజీలు చదవండి. విషయ నైపుణ్యం పెంచుకోండి.

గత అనుభవాల దృష్ట్యా డిఎస్సీ నోటిఫికేషన్ 2026 వెలువడిందా? అసలు మీరు ప్రిపరేషన్ అవ్వటానికి సమయం కూడా ఇవ్వరు. కనుక ముందే చదివి పెట్టుకోవాలి. 16,347 పోస్టులతో వెలువడిన గత మెగా డిఎస్సీ 2025లో మొత్తం 15,941 పోస్టులు భర్తీ అయినాయి. వీనిలో మిగిలిపోయిన కొలువులతో పాటు వచ్చే విద్యా సంవత్సరంలో రిటైర్ అయ్యే ఎస్‌జిటి, స్కూలు అసిస్టెంట్‌లతో సహా ఇతర కేటగిరి ఉపాధ్యాయ పోస్టులను కలిపి కొత్త నోటిఫికేషన్ మార్చి 2026కి ప్రకటించే అవకాశం ఉంది. ఆల్రెడీ టెట్ షెడ్యూలును ప్రభుత్వం విడుదల చేసింది. ఈ టెట్ ప్రక్రియని జనవరి 2026 నెల చివరకి పూర్తి చేసి ఫిబ్రవరికి గాని, మార్చిలో గాని 3000 కొత్త డిఎస్సీ పోస్టులు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ నెంబరు ఇంకా పెరిగే అవకాశం కూడా ఉంది. 2025 మెగా డిఎస్సీకి చదివిన సిలబస్‌నే 2026 డిఎస్సీకి ఉంటుంది. మార్పులు చేర్పులు ఉండవు.

**యూనిఫాం పోస్టులు..**

మొన్ననే ఆరువేల కానిస్టేబుల్ నియామకాలు పూర్తి అయినాయి. మళ్ళీ ఎస్సై, కానిస్టేబుల్ ఇతర విభాగాల నుండి సుమారు పదివేలఖాళీలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఎస్సై, కానిస్టేబుల్ జాబులకి సంబంధించి 2026లో మంచి నోటిఫికేషన్ వస్తుంది. మీరు ఫిజికల్‌గా, మెంటల్‌గా ప్రిపరేషన్ చేయండి. ఒక్కటి చెబుతాను చూడండి. లా & ఆర్డర్‌ని ఏఐనో, కంప్యూటరో చేయదు. మనుషులే చేయాలి. మనుషులే పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాలి. సో, దృఢ శారీరక, మానసిక స్థితి కలిగిన వారు పొద్దు పొద్దునే గ్రౌండ్ బాట పట్టండి. లక్ష్యం సాధించే వరకు పరుగు పెట్టవలసిందే!

**జెఎల్, డి.ఎల్‌కి నోటిఫికేషన్స్ వస్తాయా?**

స్కూళ్ళల్లో, కళాశాలల్లో ఏ.ఐ. ఎంతగా వచ్చినా, బోధించే ఉద్యోగాలు ఎక్కడికీ పోవు. రిక్రూట్‌మెంట్ జరగవలసిందే. ఎన్నో కొన్ని జెఎల్, డిఎల్ జాబులకి సైలెంట్‌గా నోటిఫికేషన్‌లు వస్తూనే ఉన్నాయి. జె.ఎల్., డి.ఎల్. రిక్రూట్‌మెంట్ ప్రస్తుతం జరగవలసి ఉంది. ఉద్యోగార్థులు పరీక్షలు రాసి ఉన్నారు. వారు ఫలితాల కొరకు వెయిట్ చేస్తున్నారు.

వచ్చే జాబ్ కాలెండర్ లో కూడా జె.ఎల్., డి.ఎల్., ఉద్యోగాలుకి సంబంధించి నోటిఫికేషన్‌లు వస్తాయి. ఫ్రెష్‌గా పిజి అయినవారు, అలానే కాలేజీల్లో గెస్టులుగా పనిచేస్తున్నవారు వానితోనే తృప్తి పడకుండా, కాలం గడపకుండా రెగ్యులర్ లెక్చరర్ జాబ్ కొట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలి. మీరు మీమీ సబ్జెక్టును పెంచుకోండి. డెప్త్‌కు వెళ్ళి సబ్జెక్టును మధనం చేయండి. కాలేజీల్లోని పనికి మాలిన రాజకీయాల్లో బిజీగా ఉండకండి. మీరు రెగ్యులర్ జాబ్ కొట్టే యత్నం చేయండి. విద్యార్థులను బిడ్డల్లా భావించండి. మీ బిడ్డలపై, వారి కెరీర్ పై ఎంత శ్రద్ధ పెడతారో, అలానే కళాశాలల్లో కూడా విద్యార్థులపై అంతే ఎఫర్ట్ పెట్టండి. మీరు రెగ్యులర్ లెక్చరర్ జాబ్ కొట్టకపోతే అప్పుడడగండి. సరే మరి, ఈ వారానికి ఉన్న సమాచారం ఇది. మళ్ళీ వచ్చే ప్రజ్ఞ సంచికలో కలుద్దామా?



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**ప్రభుత్వం అప్పుల ఊబిలో దిగిపోయింది, వచ్చే ఆదాయం వడ్డీలకే సరిపోతున్నది. కనుక ఇంకెక్కడ నోటిఫికేషన్‌లు... కొత్త నోటిఫికేషన్లు రావు, పాత నోటిఫికేషన్‌ల కేసులు ఇప్పట్లో తేలవు.. ఇలాంటి పుకార్లు షికార్లు చేస్తుండటంతో అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు. ఇలాంటి పుకార్లు 25 సంవత్సరాలనుండి వింటున్నవే... అయినా నోటిఫికేషన్‌లు వస్తూనే ఉన్నాయి. నియామక ప్రక్రియ పూర్తవుతూనే ఉంది. స్థిర చిత్తంతో ప్రిపరేషన్ కొనసాగించిన వారే అంతిమంగా విజేతలుగా నిలుస్తారు.**



## జాబ్ కేలండర్‌పై కసరత్తు

**ఏపీ ప్రభుత్వం జాబ్ కేలండర్ రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. విభాగాల వారీగా ఖాళీల సమాచారాన్ని సేకరిస్తోంది. ప్రాథమిక సమాచారం ఆధారంగా వివిధ విభాగాలలో దాదాపు 99 వేల ఖాళీలున్నట్లు తెలుస్తోంది. వీటి వివరాలు...**

- రెవెన్యూ శాఖలో 13 వేల ఖాళీలున్నాయి (2552 Direct Recruitment కోటా)
- పురపాలక పట్టణాభివృద్ధి శాఖలో 27 వేల ఖాళీలున్నాయి (23000 Direct Recruitment కోటా)
- నైపుణ్యాభివృద్ధి శిక్షణ విభాగంలో 4 వేల ఖాళీలున్నాయి (2600 Direct Recruitment కోటా)
- వ్యవసాయ శాఖలో 3 వేల ఖాళీలున్నాయి (2400 Direct Recruitment కోటా)
- మహిళాశిశుసంక్షేమ శాఖలో 2400 ఖాళీలున్నాయి (1820 Direct Recruitment కోటా)
- ఉన్నత విద్యా శాఖలో 7 వేల ఖాళీలు, విశ్వవిద్యాలయాలలో 3 వేల ఖాళీలున్నాయి.
- పంచాయతీరాజ్ శాఖలో 26 వేల ఖాళీలున్నాయి.

## విద్య, ఉద్యోగ సమాచారం

**డిప్యూటీ ఫీల్డ్ ఆఫీసర్ (టెక్నికల్) పోస్టులు భర్తీ**

భారత ప్రభుత్వానికి చెందిన కేబినెట్ సెక్రటేరియట్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన గ్రూప్-బి (నాన్ గెజిటెడ్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 250 డిప్యూటీ ఫీల్డ్ ఆఫీసర్ (టెక్నికల్) పోస్టులను భర్తీ చేస్తారు. ఈ పోస్టులను 2023, 2024, 2025 సంవత్సరాల్లో గేట్‌లో సాధించిన స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు. అర్హత గల కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 14, 2025వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలు https://cabsec.gov.in చూడండి.

**ఐబిపిఎస్ పీఓ అడ్మిట్ కార్డులు**

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (IBPS)ఆర్ఆర్‌బీ పీఓ ప్రిలిమ్స్ 2025 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేసింది. ఆర్ఆర్‌బీ పీవో పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ రిజిస్ట్రేషన్, రోల్ నంబర్, పాస్‌వర్డ్ నమోదు చేసి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నవంబరు 22, 23 తేదీల్లో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 3,928 పోస్టుల భర్తీకి ఐబీపీఎస్ ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనుంది.



# ఇండియన్ పాలిటి ఆదేశిక సూత్రాలు

- **ఆదేశక సూత్రాలు**( Directive Principles of State Policy)- రాజ్యాంగంలోని భాగం - IV (Articles 36 నుండి 51 వరకు) పొందు పరచ బడ్డాయి.
- రాజ్యాంగ నిర్మాతలు ఈ భావనను 1937 ఐరిష్ (ఐర్లాండ్ ) రాజ్యాంగం నుండి గ్రహించారు. (వారు వీటిని స్పెయిన్ రాజ్యాంగం నుండి స్వీకరించారు.) వీటినే నిర్దేశక నియమాలు అని కూడా అంటారు. నెహ్రూ కమీటీ నివేదిక (1928) కరాచీ కాంగ్రెస్ తీర్మానం (1931) ప్రజల ఆర్థిక ,రాజకీయ స్వేచ్ఛాకు సంబంధించి కరాచీ తిర్మానంలో చేసారు .
- డా. బి.ఆర్. అంబేద్కర్ ఈ మార్గదర్శక సూత్రాలను భారత రాజ్యాంగంలోని “కొత్త లక్షణాలు ( Novel Features)”గా పేర్కొన్నారు.
- గ్రాన్‌విల్ ఆస్టిన్ (Granville Austin) మార్గదర్శక సూత్రాలు మరియు మౌలిక హక్కులను కలిపి “రాజ్యాంగంలోని మనస్సాక్షి (Conscience of the Constitution)”గా అభివర్ణించారు.

**ఆదేశక సూత్రాల లక్షణాలు** (FEATURES OF THE DIRECTIVE PRINCIPLES)

**1. అర్థం మరియు పరిధి:**


“రాష్ట్రపాలన మార్గదర్శక సూత్రాలు” అనే పదబంధం, ప్రభుత్వం చట్టాలు రూపొందించేటప్పుడు మరియు విధానాలు రూపొందించేటప్పుడు గమనంలో ఉంచుకోవలసిన ఆధ్యాత్మిక, సామాజిక మరియు రాజకీయ ఆదర్శాలను సూచిస్తుంది.

- ఇవి రాజ్యాంగం ద్వారా ప్రభుత్వానికి ఇచ్చిన సిఫారసులు లేదా సూచనలు శాసన, కార్యనిర్వాహక, మరియు పరిపాలనా రంగాలలో వర్తిస్తాయి.
- ఆర్టికల్ 36 ప్రకారం, భాగం-IV లోని “రాష్ట్రం (State)” అనే పదానికి, భాగం-III (మౌలిక హక్కులు) లో ఉన్న అర్థమే వర్తిస్తుంది. అందువల్ల ఇది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల శాసన, కార్యనిర్వాహక విభాగాలను, అన్ని స్థానిక సంస్థలను, మరియు ఇతర ప్రజా సంస్థలను కూడా కలిగి ఉంటుంది.

**2. 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారం:**

డా. బి.ఆర్. అంబేద్కర్ – మాటల్లో ఈ మార్గదర్శక సూత్రాలు Government of India Act,1935 లో ఉన్న “Instrument of Instructions” కి సమానంగా ఉన్నాయి.

Directive Principles అనేవి British ప్రభుత్వమిచ్చిన ‘Instrument of Instructions’ లాగే ఉన్నాయి. అవి అప్పట్లో గవర్నర్ జనరల్ మరియు గవర్నర్లకు ఇచ్చిన సూచనలు. ఇప్పుడు ఇవి శాసనసభ మరియు కార్యనిర్వాహకానికి ఇచ్చిన సూచనలు మాత్రమే.”




**3. సామాజిక–ఆర్థిక–రాజకీయ కార్యక్రమం:**

మార్గదర్శక సూత్రాలు ఆధునిక ప్రజాస్వామ్య దేశానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యక్రమాన్ని నిర్దేశిస్తాయి. ఇవి రాజ్యాంగ ప్రాస్తావికలో పేర్కొన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఉన్నత లక్ష్యాలను సాధించడమే ఉద్దేశ్యం.

- ఇవి “సంక్షేమ రాజ్యం (Welfare State)” ఆలోచనను ప్రతిబింబిస్తాయి, కానీ వలస పాలన కాలంలో ఉన్న “Police State” వ్యవస్థను కాదు. సంక్షిప్తంగా, ఇవి సామాజిక మరియు ఆర్థిక ప్రజాస్వామ్యం స్థాపనను లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**4. న్యాయపరంగా అమలుచేయలేనివి** (Non-Justiciable):

ఈ సూత్రాలను ఉల్లంఘించినా న్యాయస్థానాలు వాటిని అమలు చేయమని బలవంతం చేయలేవు. అయినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 37 ప్రకారం “ఈ సూత్రాలు దేశ పరిపాలనలో మూలభూతమైనవి (Fundamental in the governance of the country)” కాబట్టి, ప్రభుత్వం చట్టాలు చేసేటప్పుడు ఈ సూత్రాలను అనుసరించడం రాష్ట్రం యొక్క కర్తవ్యమని పేర్కొంటుంది.

**5. చట్టాల రాజ్యాంగబద్ధత పరిశీలనలో ఉపయోగం:**

ఇవి న్యాయపరంగా అమలు చేయలేనివైనా, సుప్రీం కోర్టు పలు సందర్భాలలో పేర్కొంది

- ఒక చట్టం ఏదైనా మార్గదర్శక సూత్రాన్ని అమలు చేయడానికి ఉద్దేశించబడితే,ఆ చట్టం ఆర్టికల్ 14 (చట్టం ముందు సమానత్వం) లేదా ఆర్టికల్ 19 (ఆరుస్వేచ్ఛలు) పరిధిలో సరైనదిగా పరిగణించవచ్చు, తద్వారా అది అరాజ్యాంగబద్ధం కాదని తేలుస్తుంది.

**ఆదేశక సూత్రాల వర్గీకరణ** (CLASSIFICATION OF THE DIRECTIVE PRINCIPLES)

రాజ్యాంగంలో వీటిని వర్గీకరించలేదు. MP శర్మ , GN జోషి వంటి వారు వీటిని వర్గీకరించారు

- వాటి విషయ క్రమం మరియు దిశ ఆధారంగా వీటిని మూడు విభాగాలుగా విభజించవచ్చు:

1. **సామ్యవాద** (Socialistic) **సూత్రాలు**
2. **గాంధీయం** (Gandhian) **సూత్రాలు**
3. **స్వేచ్ఛావాద- ఉదారవాద** (Liberal ) **సూత్రాలు**

**1.సామ్యవాద సూత్రాలు** (SocialisticPrinciples)

- ఇవి సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తాయి.
- ఇవి సామాజిక మరియు ఆర్థిక న్యాయాన్ని స్థాపించి, సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడాన్ని లక్ష్యంగా కలిగి ఉంటాయి.

1. రాజ్యం నిర్వచనం – నిభందన 12 లో పేర్కొన్న నిర్వచనం (ఆర్టికల్ 36 )
2. నిర్దేశిక నియమాలకు న్యాయ సంరక్షణ లభించినది అని స్పష్టంగా పేర్కొనబడింది (ఆర్టికల్ 37)
3. ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ఆధారంగా సమాజాన్ని నిర్మించడం, ఆదాయం మరియు అవకాశాలలో అసమానతలను తగ్గించడం. (ఆర్టికల్ 38)
4. ప్రతి పౌరునికి జీవనోపాధి హక్కు, ఆస్తుల సమాన పంపిణీ, సంపద కేంద్రీకరణ నివారణ, పురుషులకు–మహిళలకు సమాన వేతనం, కార్మికులు–పిల్లల ఆరోగ్య సంరక్షణ. (ఆర్టికల్ 39)
5. పేదలకు ఉచిత న్యాయసహాయం అందించడం. (ఆర్టికల్ 39A)
6. నిరుద్యోగం, వృద్ధాప్యం, అనారోగ్యం లేదా వైకల్యం సమయంలో ఉపాధి (జీవన భ్రుతి ), విద్య, సహాయం అందించడం. (ఆర్టికల్ 41)
7. మానవీయమైన పని గంటలను ,పనిచేయడానికి పరిస్థితులు, స్త్రీలకు ప్రసూతి సదుపాయం కల్పించడం. (ఆర్టికల్ 42)
8. కార్మికుల సంపూర్ణ మానసిక ,శారీరక వికాసానికి కృషి చేయడం ,జీవనోపాధి వేతనం, సాంస్కృతిక అవకాశాలు అందించడం. (ఆర్టికల్ 43)
9. పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం కల్పించడం. (ఆర్టికల్ 43A)



**సత్య ఇర్గదిండ్ల**
**SATYA SIR APP**
**9177323403**

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

### ప్రాక్టీస్ బిట్స్

**1. ప్రభుత్వ వస్తుసేవలను కొనుగోలు చేయకుండా ఉత్పత్తి సంస్థలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఏమంటారు?**
ఎ. బదిలీ చెల్లింపులు  బి. సబ్సిడీలు
సి. వ్యయర్హ్వ ఆదాయం  డి. వృష్టి ఆదాయం

**2. మొదటి పిస్కల్ కమిషన్ ఛైర్మన్ ఎవరు?**
ఎ. ఇబ్రహీం రహింతుల్ల
బి. విటి కృష్ణమాచారి  సి. షణ్ముకం షెట్టి
డి. కాండా

**3. అంత్యోదయ పథకాన్ని ప్రారంభించిన తొలి రాష్ట్రం**
ఎ. పంజాబ్  బి. హర్యానా
సి. రాజస్థాన్  డి. గుజరాత్

**4. ప్రస్తుతం ఐఎమ్ఎఫ్ డైరెక్టర్ ఎవరు?**
ఎ. క్రిస్టాలినా జార్జివా  బి. బెట్లన్ ఉడ్స్
సి. రాహుల్ బజాజ్  డి. అజయ్ భంగా

**5. ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనక పోయినా వచ్చే ఆదాయాన్ని ఏమంటారు?**
ఎ. రాయితీలు
బి. బదిలీ చెల్లింపులు  సి. సబ్సిడీలు
డి. వృష్టి ఆదాయం

**6. ఋతుసంబంధ నిరుద్యోగితకు మరొక పేరు**
ఎ. కాలిక నిరుద్యోగిత
బి. ఘర్షణ నిరుద్యోగిత  సి. అనుద్యోగిత
డి. సాంకేతిక నిరుద్యోగిత

**7. సంఘృష్ట నిరుద్యోగిత అనేది**
ఎ. తాత్కాలికమైనది  బి. శాశ్వతమైనది
సి. మధ్యకాలికమైనది  డి. పైవన్నీ

**8. BANK అనే ఆంగ్లపదం ఏ భాషా పదాల నుండి ఉద్భవించినది?**
ఎ. BANCO – ఇటాలియన్ పదం
బి. BANC – జర్మనీ పదం
సి. ఎ & బి
డి. BANQUE – గ్రీక్ పదం

**9. సంఘృష్టి నిరుద్యోగితకు మరొక పేరు**
ఎ. ఘర్షణ నిరుద్యోగిత
బి. ఒరిపిడి నిరుద్యోగిత  సి. ఎ & బి
డి. కాలిక నిరుద్యోగిత

**10. బదిలీ చెల్లింపులకు మరొక పేరు**
ఎ. ఏకపక్ష బదిలీలు  బి. చాలక బదిలీలు
సి. వన్ వే చెల్లింపు  డి. పైవన్నీ

**11. బెట్టన్ ఉడ్స్ కవలలు అని వేటిని పిలుస్తారు?**
ఎ. IMF (ఐఎమ్ఎఫ్), ADB (ఎడిబి)
బి. IMF (ఐఎమ్ఎఫ్), IBRD (ఐబిఆర్‌డి)
సి. IBRD(ఐబిఆర్‌డి), ADB (ఎడిబి)
డి. ADB (ఎడిబి), SDR యస్‌డిఆర్

**12. ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో కొంత భారాన్ని తగ్గించేవాటిని ఏమంటారు?**
ఎ. సబ్సిడీలు  బి. రాయితీలు
సి. ఎ & బి  డి. బదిలీ చెల్లింపులు

**13. రిజర్వుబ్యాంకు తొలి భారతీయ గవర్నర్ ఎవరు?**
ఎ. సర్ డిస్పోర్న్ స్మిత్  బి. సిడి దేశ్‌ముఖ్
సి. శక్తికాంత్ దాస్  డి. రంగరాజన్

**14. భారతదేశంలో ప్రారంభించిన మొదటి పారిశ్రామిక విత్త సంస్థ ఏది?**
ఎ. ఐఎఫ్‌సిఐ  బి. ఐడిబిఐ
సి. ఐసిఐసిఐ  డి. యస్‌ఎఫ్‌సి

**15. ఐఎమ్ఎఫ్ ఆర్థిక సంవత్సరం ఎపుడు ప్రారంభం అవుతుంది?**
ఎ. జనవరి 1  బి. ఏప్రిల్ 1
సి. జులై 1  డి. మే 1

**16. ఆర్థిక వ్యవస్థ స్థూలంగా ఎన్ని రకాలు?**
ఎ. 2  బి. 3  సి. 4  డి. 5

**17. విద్యార్థి గ్రాంట్లు, కానుకలు, విరాళాలు అనేవి?**
ఎ. బదిలీ చెల్లింపులు  బి. సబ్సిడీలు
సి. రాయితీలు  డి. వృష్టి ఆదాయం

**18. ఐఎమ్ఎఫ్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ. లండన్  బి. న్యూఢిల్లీ
సి. వాషింగ్‌టన్ డిసి  డి. జనీవా

**19. రుతుసంబంధ నిరుద్యోగిత కాలం ఎంత?**
ఎ. 7–8 నెలలు  బి. 4–5 నెలలు
సి. 6–7 నెలలు  డి. 8–9 నెలలు

**20. జర్మనీ పరిభాషలో BANC అనే పదానికి అర్థం**
ఎ. బల్ల  బి. ద్రవ్య మారకం
సి. ఉమ్మడి నిల్వ  డి. పైవన్నీ

**21. ఋతుసంబంధ నిరుద్యోగం ఏ రంగంలో ఉంటుంది?**
ఎ. వ్యవసాయ రంగం
బి. పారిశ్రామిక రంగం  సి. సేవారంగం
డి. పైవన్నీ

**22. భారతదేశానికి ప్రణాళిక సంఘం కావాలని మొదట సూచించినది ఎవరు?**
ఎ. మోక్షగుండం విశ్వేశ్వరయ్య
బి. జవహర్‌లాల్ నెహ్రూ
సి. సుభాష్ చంద్రబోస్
డి. జెఆర్‌డి టాటా

**23. అర్థశాస్త్రంలో నోబుల్ బహుమతి పొందిన తొలి భారతీయుడు ఎవరు?**
ఎ. రాగ్నర్ ఫ్రిష్  బి. అమర్త్య సేన్
సి. అబిజిత్ బెనర్జీ  డి. ఆడమ్ స్మిత్

**జవాబులు :**

1)బి, 2)ఎ, 3)సి, 4)ఎ, 5)బి, 6)ఎ, 7)ఎ, 8)సి, 9)సి, 10)డి, 11)బి, 12)సి, 13)బి, 14)బి, 15)డి, 16)బి, 17)ఎ, 18)సి, 19)బి, 20)సి, 21)ఎ, 22)సి, 23)బి



**ఎం.అన్నారెడ్డి**
**సీనియర్ ఫ్యాకల్టీ**
**హనుమకొండ.**

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- అక్టోబరు 2025లో 10వ జాతీయ స్థాయి కాలుష్య ప్రతిస్పందన వ్యాయామం ఎక్కడ జరిగింది?
  **- అక్టోబరు 05,06 తేదీలలో చెన్నైలో**
- సాక్షమ్ కౌంటర్ మానవ రహిత వైమానిక వ్యవస్థను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
  **- భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్**
- భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏ రోజున జాతీయ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు?
  **-అక్టోబరు 10న(1854లో లార్డ్ డల్హౌసి స్థాపించారు)**
- " I am Giorgia - MyRoots, MyPrinciples" ఏ దేశ ప్రధాని ఆత్మకథ? అలాగే దీనికి ముందు మాట ఏ దేశ ప్రధాని రాసారు?
  **-ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ. దీనికి భారత ప్రధాని నరేంద్రమోడి ముందుమాట రాసారు.**
- ఏ అంతర్జాతీయ సంస్థ భారతదేశంలో తొలిసారిగా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్నోవేషన్ ఫండ్ అనే ప్రత్యేక నిధిని ప్రారంభించింది?
  **- యునిసెఫ్**
- దక్షిణ భారతదేశంలోనూ మరియు తెలంగాణాలోను మొదటి పూర్తి స్థాయి సౌరశక్తి గ్రామంగా గుర్తింపు పొందినది ఏది?
  **- కొండారెడ్డిపల్లి (నాగర్ కర్నూల్)**
- భారత ప్రధాని నరేంద్ర మోడి నిజ జీవితం పై మేరా దేశ్ పెహెలే సంగీత ప్రదర్శన ఎక్కడ నిర్వహించబడినది?
  **- హైదరాబాద్**
- హెచ్ 125 సౌర హెలికాప్టర్‌ల తయారీ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ బస్ 2025 అక్టోబరు 01న ప్రకటించింది?
  **- కర్ణాటకలోని కోలారు జిల్లా వెమగల్ లో**
- ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో భారత అథ్లెట్లు నిషాద్, సిమ్రన్ శర్మ పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. నిషార్ కుమార్ ఏ రాష్ట్రానికి చెందిన వాడు?
  **- ఉత్తరప్రదేశ్ (2.14 మీ. జంప్‌తో అగ్రస్థానంలో) 2020, 2024 పారా ఒలంపిక్స్‌లో కాంస్యం గెలిచాడు.**
- దీపావళిని స్టేట్ హాలిడేగా ప్రకటించిన 3వ అమెరికా రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. అయితే మొదటి రెండు ఏవి?
  **- పెన్సిల్వేనియా, కనెక్టివిటి**
- సముద్ర రక్షణ గురించి అవగాహన పెంచడానికి ప్రపంచంలో మొట్టమొదటి ప్రత్యక్ష నీటి అడుగున ఇంటర్వ్యూ ను ఏ ద్వీప దేశం నిర్వహించినది?
  **- పలావ్**
- శత్రు దేశాల డ్రోన్‌ల ముప్పు నుండి దేశ సరిహద్దులను రక్షించుటకు ప్రవేశపెట్టిన స్వదేశీ యాంటి డ్రోన్ అడ్ సిస్టమ్ Saksham ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
  **- భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్**
- నెసోలింక్స్ బనా బిటనె అనే కొత్త కందిరీగ జాతి ఏ రాష్ట్రాలలో కనుగొనబడింది?
  **- పశ్చిమ బెంగాల్**
- స్థిరమైన పర్యాటక అభివృద్ధి మరియు వారసత్వ పరిరక్షణ చర్చలకు గాను ఏ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డు 2025 ను గెల్చుకుంది?
  **- ఆంధ్రప్రదేశ్**
- సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పరిరక్షించి నందుకు మైసూర్‌కి చెందిన ఏ ప్రజా ఉద్యమానికి 31వ డాక్టర్ ఎమ్.ఎస్. స్వామినాథన్ అవార్డు లభించింది?
  **- సహజ సమృధ**








- మహిళలకు, ఆడపిల్లలకు భద్రత కల్పించే లక్ష్యంతో 'మిషన్ శక్తి 5.0' ప్రోగ్రాంను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
  **- ఉత్తరప్రదేశ్**
- ఇటీవల పదవీ విరమణ చేసిన ఆసియాలో మొదటి మహిళా లోకో పైలెట్ ఎవరు?
  **- సురేఖ యాదవ్ (1989లో లోకో పైలెట్‌గా చేసారు. 2023లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపారు)**
- అంతర్జాతీయ సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలను లక్ష్యంగా చేసుకొని ఇంటర్‌పోల్ నేతృత్వంలో నిర్వహించబడిన ఆపరేషన్ పేరేంటి?
  **- ఆపరేషన్ హైచీ-6** (Operation HAECHI VI)
- భారతదేశంలో మొదటి మురికివాడ రహిత నగరంగా ఇటీవల ఏది నిలిచింది?
  **- ఛండీగడ్**
- ఎబోవ్ & బియాండ్ - ఎక్స్‌ప్లోరింగ్ ద అమేజింగ్ వరల్డ్ ఆఫ్ ఏవియేషన్ పుస్తక రచయిత ఎవరు?
  **-శివకుమార్ మోహంకా**
- ప్రతి ఏడాది అక్టోబరు 10న జాతీయ పోస్టల్ దినోత్సవంగా నిర్వహిస్తారు. అలాగే ఇదే రోజు ప్రపంచ మానసిక ఆరోగ్యపు రోజుగా కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం ఏమిటి?
  **- యాక్సెస్ టు సర్వీసెస్ - మెంటల్ హెల్త్ ఇన్ క్యాటస్ట్రోఫిస్ & ఎమర్జెన్సీస్**
- ప్రపంచ జంతు సంక్షేమ రోజుగా అలాగే జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా నిర్వహిస్తారు. అది ఏ రోజు?
  **- అక్టోబరు 04**
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో రహదారిని భారత్‌కు చెందిన బోర్డర్స్ రోడ్ ఆర్గనైజేషన్ నిర్మించింది. ఇది ఎక్కడ ఉంది? అలాగే ఇది ఎంత ఎత్తులో ఉంది?
  **- హిమాంక్ ప్రాజెక్టులో భాగంగా లధఖ్‌లో సముద్ర మట్టానికి 19,400 అడుగుల ఎత్తులో ఉంది.**
- హింస, దుర్వినియోగం మరియు దోపిడి నుండి పిల్లలను రక్షించడానికి ఏ దేశం మొట్టమొదటి జాతీయ బాలల భద్రతా విధానాన్ని ప్రారంభించింది?
  **- ఫిజీ**
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌ను న్యూఢిల్లీలో ఎపుడు నిర్వహించారు? థీమ్ ఏమిటి?
  **- అక్టోబర్ 8, ఇన్నోవేట్ టు ట్రాన్స్‌ఫామ్**
- పిఎమ్ ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ఎంపిక చేసారు. అయితే తెలంగాణ నుండి ఎన్ని జిల్లాలు ఎంపికయ్యాయి?
  **4 (జనగామ, గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణ పేట)** (తక్కువ వ్యవసాయ ఉత్పాదకత కల్గిన జిల్లాలో ఎక్కువ ఉత్పాదకత సాధించడం. రానున్న 6 ఏళ్ళలో దీనికి 24 వేల కోట్లు వెచ్చిస్తారు).
- మానవ ముఖంతో చెక్కబడిన 12000 సంవత్సరాల నాటి పురాతన టి- ఆకారపు స్తంభాన్ని పురావస్తు శాస్త్రవేత్తలు ఏ దేశంలో కనుగొన్నారు?
  **- తుర్కియే**
- టొబాకో ఫ్రీ యూత్ కాంపైన్ 3.0ను ఏ మంత్రిత్వశాఖలు సంయుక్తంగా ప్రారంభించాయి?
  **- మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్**
- కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ తన కొత్త కేంద్ర స్టోర్‌ను ఎక్కడ ప్రారంభించింది?
  **- ఛత్తీస్‌ఘడ్‌లోని కోర్బాలో (మహిళలే నిర్వహిస్తారు)**
- భారతదేశపు మొట్టమొదటి మెంటల్ హెల్త్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
  **- దీపికా పదుకొనే**
- ఇటీవల ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అవార్డును ఏ దేశం గెల్చుకుంది?
  **- భారత్**
  భారత్‌లో 2015లో 19% మంది ప్రజలకు ఉన్న సామాజిక భద్రత 2025 నాటికి 64.3%కి చేరింది
- నాట్పోల్‌రెక్స్-ఎక్స్ పేరుతో భారత తీర రక్షక దళం విన్యాసాన్ని ఎక్కడ అక్టోబరు 05,06 తేదీలలో కొనసాగింది?
  **- తమిళనాడులోని చెన్నైలో**
- రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు 2025 ఇటీవల ఎవరికి వచ్చింది?
  **- సల్మాన్ ఖుర్షీద్**
- అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) 181వ సభ్య దేశంగా చేరిన దేశం ఏది?
  **- మాల్దీవులు**
- అక్టోబరు 2025లో విశాఖ పట్నం ఓడరేవులో ప్రవేశపెట్టబడిన భారతదేశపు మొట్టమొదటి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ పేరేంటి?
  **- శివాలిక్**
- జాతీయ వ్యవసాయ ఈ-మార్కెట్‌ను భారత ప్రభుత్వం విస్తరించింది. కొత్తగా 9 వస్తువులను ఈ మార్కెటింగ్ పరిధిలోకి తేవడంతో వీటి సంఖ్య 247కి చేరింది. అయితే ఈ-నామ్‌ను ఎప్పుడు ప్రభుత్వం ప్రారంభించింది?
  **- 2016 ఏప్రిల్ 14**
- న్యూఢిల్లీలో జరిగిన 2025 158ఎఫ్ జూనియర్ ప్రపంచకప్‌లో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన దేశం ఏది?
  **- భారత్**
- నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 48 కిలోల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాభాయి చాను ఏ పతకం గెల్చింది?
  **- వెండి**
- మహాత్మాగాంధీ సేవా పురస్కారానికి ఇటీవల ఎంపికైన వారు ఎవరు?
  **- రామచంద్ర గుహ**
- ఇటీవల ఏ దేశంలో భారత యుపిఐ చెల్లింపు వ్యవస్థ ప్రవేశపెట్టారు?
  **- ఖతర్** (ఇది 8వ దేశం) 1) యుఎఇ, 2) సింగపూర్ 3) భూటాన్, 4) నేపాల్, 5) శ్రీలంక, 6) ఫ్రాన్స్, 7) మాల్దీవులు
- వారసత్వ పరిరక్షణను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించడానికి ఒడిశా ప్రభుత్వం పూరీ జగన్నాథ ఆలయ రికార్డులను భద్రపరచడానికి ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ పేరు ఏమిటి?
  **- జ్ఞాన యజ్ఞ మండపం**
- భారతదేశపు మొట్టమొదటి జంతు జనన నియంత్రణ (ఎబిసి) శిక్షణ కేంద్రాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?
  **- లక్నో**
- ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థలో ఒకటైన జపాన్ ఆ దేశపు ప్రధానిగా మొట్టమొదటిసారి ఓ మహిళను ఎన్నుకునేందుకు చర్యలు చేపట్టింది. ఆ మహిళ ఎవరు?
  **- గునై తకాయిచి**
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్ళొచ్చిన తొలి భారతీయుడుగా గుర్తింపు పొందిన శుభాంశు శుక్లాను కేంద్ర విద్యాశాఖ ఏ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది?
  **- వికసిత్ భారత్ బిల్డ్‌థాన్ 2025**
- భారతదేశంలో మొదటి బాల్య వివాహ రహిత జిల్లాగా అవతరించిన బలోడ్ ఏ రాష్ట్రంలో ఉంది?
  **- ఛత్తీస్‌గడ్**
- సహకార రంగంలో దేశ తొలి సిబిజీ (కంప్రెస్డ్ బయోగ్యాస్) ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేసారు?
  **- మహారాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలోని కొపర్గావ్‌లో**

**నోబెల్ ప్రైజ్ విజేతలు 2025**

- వైద్యం - మెరి ఇబ్రంకో ఫ్రెడ్ రామ్స్‌డెల్-అమెరికా, షిమోన్ సకగుచి (జపాన్) మానవ రోగ నిరోధక వ్యవస్థ పనితీరుపై.
- భౌతిక శాస్త్రం - జాన్ క్లార్క్, మిషెల్ డెకోరెట్ జాన్ ఎమ్ మార్టినిస్ (అమెరికా), పబ్ అటామిక్ టన్నెలింగ్.
- రసాయన శాస్త్రం - సుసుము కిటగవా (జపాన్), రిచర్డ్ రాబ్సన్ (ఆస్ట్రేలియా), ఒమర్ ఎమ్ యాగి (అమెరికా) మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్.
- సాహిత్యం - లాస్లో క్రస్న హెూర్కయి (హంగేరి), 2005లో మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్, 2019లో నేషనల్ బుక్ అవార్డు
- శాంతి - మరియా కోరినా మచాడో (వెనుజులా) ప్రజాస్వామ్య హక్కుల పోరాటానికి.
- అర్థశాస్త్రం - జోయెల్ మోకిర్ (నెదర్లాండ్స్), ఫిలిప్ అఘియాన్ (ఫ్రాన్స్), పీటర్ హౌవిట్ (కెనడా) (క్రియేటివ్ డిస్ట్రక్షన్)
- తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్-బి రోగాల కట్టడిని ఇటీవల ఏ దేశం సాధించింది?
  మాల్దీవులు (ఈ ఘనత సాధించిన ప్రపంచపు తొలి దేశం)

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లో మహిళల 200 మీ. & 400 మీ. ఈవెంట్‌లో దీప్తి జీవాంజి (తెలంగాణ) రెండు స్వర్ణ పతకాలు సాధించింది. అయితే ఇవి ఎక్కడ జరుగుతున్నాయి?

– **ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్**

❍ భారతదేశంలో మొట్టమొదటి సెమీ కండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియంను టెక్నాలజీ చీఫ్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టి-చిప్) ఎక్కడ ప్రారంభించింది?

– **హైదరాబాద్**

❍ ఉద్యోగినులకు నెలసరి సెలవు తప్పనిసరి చేసిన తొలి రాష్ట్రం ఏది?

– **కర్ణాటక**

❍ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువశాస్త్ర, సాంకేతిక నిపుణులను ఆకర్షించేందుకు 2025 అక్టోబరు 01 నుండి కొత్త వీసా కేటగిరి 'కె వీసా' ను ప్రవేశపెట్టిన దేశం ఏది?

– **చైనా**

❍ భారతదేశపు మొట్టమొదటి ధరించగలిగే పేమెంట్ సిస్టమ్‌ను ప్రారంభించడానికి మ్యూజ్ వేరబుల్స్ సంస్థ నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అయితే దీన్ని రూపొందించినది ఎవరు?

– **ఐఐటి, మద్రాసు**

❍ "ఆమె సూర్యుడిని కబళించినది" – పుస్తకాన్ని ఇటీవల ఏ.పి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. కాగా ఆ పుస్తక రచయిత ఎవరు?

– **లక్ష్మీ ముగ్ఘశ్వర్ పురి**

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐవిసిఎన్)లో ఇటీవల సభ్యత్వం పొందిన దేశం ?

– **అర్మేనియా**

❍ రక్షణ రంగంలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు సంచార పంపిణీ సహకారానికి సంబంధించి భారత్ ఏ దేశం మధ్య ఇటీవల 3 కీలక ఒప్పందాలు కుదిరాయి?

– **ఆస్ట్రేలియా**

❍ నకిలీ మద్యం అమ్మకాలను అరికట్టడానికి ఎక్సైజ్ సురక్ష యాప్‌ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?

– **ఏ.పి.**

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ నుండి అధికారికంగా గుర్తింపు పొందిన దేశంలోని తొలి డ్యుగాంగ్ కన్జర్వేషన్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉంది? – **తమిళనాడు**

❍ వన్డేల కోసం టీమ్ ఇండియాకు బిసిసిఐ కొత్త కెప్టెన్‌ను నియమించింది. రోహిత్ స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సారధి ఎవరు?

– **శుభమన్ గిల్**

❍ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో భారత్ 22 పతకాలు సాధించి 10వ స్థానంలో నిలిచింది. అయితే తొలి స్థానంలో ఉన్న దేశం ఏది?

– **బ్రెజిల్. (మొత్తం 44, స్వ.15, ర.20, కా.9)**

❍ ఇటీవల ఎమ్3ఎమ్ హురున్ ఇండియా సంపన్నుల జాబితాను విడుదల చేసింది. దాని ప్రకారం రూ. 2.84 లక్షల కోట్ల సంపదతో భారతదేశపు అత్యంత సంపన్న మహిళగా నిలిచింది ఎవరు?

– **రోషిణి నాదర్ మల్హోత్రా.**

❍ వేలిముద్రల మోసాలు అరికట్టడానికి పామ్ సెక్యూర్ డివైస్ అనే వినూత్న బయోమెట్రిక్ సాధనాన్ని అభివృద్ధి చేసిన ఐఐటి ఏది?

– **కాన్పూర్**

❍ ఇటీవల మలేషియాలో జరిగిన వరల్డ్ సోషల్ సెక్యూరిటీ ఫోరమ్‌లో భారత్‌కి అరుదైన గౌరవం దక్కింది. సోషల్ సెక్యూరిటీలో రాణించినందుకు గాను మనదేశం అందుకున్న అవార్డు ఏది?

– **ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అసోసియేషన్**

❍ ఇటీవల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ సంబంధించి రెండు కీలక బదిలీలు జరిగాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ డైరెక్టరుగా నియామకం అయిన వారి పేర్లేంటి?

– **ప్రవీణ్ రంజన్, ప్రవీణ్ కుమార్.**

❍ ఇంపాటియెన్స్ రాజిబియానా అనే కొత్త బాల్సమ్ పుష్ప జాతిని ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?


– **అరుణాచల్‌ప్రదేశ్**

❍ 2025 హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ ఎంత?

– **85 (2024తో పోలిస్తే 5 స్థానాలు తగ్గింది)**

❍ ఇటీవల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం భారతదేశంలోని ఏ రాష్ట్రంలో యుపిఐ లావాదేవీల తలసరి వినియోగ తీవ్రత ఎక్కువగా ఉంది?

– **తెలంగాణ**




❍ 2025-26 సం.నకు యుఎన్ గ్లోబల్ జియోస్పేషియల్ ప్రాంతీయ కమిటీకి సహ ఛైర్ పర్సన్‌గా ఏ దేశం ఎన్నికైంది?

– **భారత్**

❍ అధిక దిగుబడినిచ్చే ఎక్కువ కాలం పండించే పత్తి సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అక్టోబరు 2025లో ప్రారంభించిన మిషన్ ఏది?

– **కపాస్ క్రాంతి మిషన్**

❍ దాడులు, వేధింపులకు గురయ్యే హిజ్రాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం అరణ్ (రక్షణ) పేరుతో వసతి గృహంను ప్రారంభించింది?

– **తమిళనాడు**

❍ భారతదేశం యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కి 2026-2028 కాలానికి సభ్యదేశంగా ఎన్నికైంది. కాగా ఈ యుఎన్‌హెచ్‌ఆర్‌సి ఏ సం.లో స్థాపించబడినది?

– **2000**

❍ భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ వాహనాలు మరియు బ్యాటరీ సబ్సిడీలకు ఏ దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) లో ఫిర్యాదు చేసింది?

– **చైనా**

❍ ఫిలిప్పైన్స్‌లోని మనీలాలో నిర్వహించిన మిసెస్ యూనివర్స్ విజేతగా భారత్‌కి చెందిన అమ్మాయి గెల్చింది. ఆమె ఎవరు?

– **షెర్రీ సింగ్**

❍ జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో చీనాబ్ నదిపై సవాల్ కోట్ ఎలక్ట్రిక్ ప్రాజెక్టును నిర్మించేందుకు పర్యావరణ కమిటీ అనుమతి ఇచ్చింది. అయితే దీని సామర్థ్యం ఎంత?

– **1856 ఎమ్.డబ్ల్యు.**

❍ వ్యవసాయ రంగంలో కృత్రిమ మేథ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ తెలంగాణ విశ్వవిద్యాలయం ఏ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంది?

– **ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీతో**

❍ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు? అలాగే 2025 వరల్డ్ ఫుడ్ డే థీమ్ తెల్పండి?

– **అక్టోబరు 16** (థీమ్ – హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెటర్ ఫుడ్ & ఎ బెటర్ ఫ్యూచర్)

❍ ఫ్యూచర్ రెడీ రైల్వేస్ అనే థీమ్‌తో ఆసియాలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ రైల్వే ఎగ్జిబిషన్ 2025 ఎక్కడ జరిగింది?

– **న్యూఢిల్లీలో**

❍ ఇటీవల గనుల మంత్రిత్వశాఖ ఇటీవల సున్నపురాయిని ప్రధానఖనిజంగా వర్గీకరించింది. అయితే సున్నపురాయి యొక్క రసాయన ఫార్ములా ఏమిటి?

– **కాల్షియం కార్బోనేట్**

